ఓం

# కర్ణానందదాయిని.

అను నీతిగ్రంథము

విశాఖపట్టణముజిల్లా అనకాపల్లి వాస్తవ్యుండగు

## బీ. బాలాజీదాసునిచే

వ్రాయబడినది.

---

ప్రకటనకర్త :

బీ. అమ్మన్న.

---


బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

డి. కే. పంత్ చే

ముద్రింపబడియె.

ఆరవ కూర్పు : 500 ప్రతులు.

*Reprint.*

1921.



*Registered Copy-right.*


Price 0-6-0. వెల రూ 0-6-0.

# పీఠిక.

చదువరులారా! నేను పెక్కుచోటుల హరికథలలో పదపద్యంబులుపన్యసింప నవికోరక హాస్యాస్పదంబగు పద్యంబులు విని వ్రాసియిమ్మని బాధింపుచుండిరి. వారలకై యీగతి వ్రాసితి.

## ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి బీ. బాలాజీదాసు అండు కో అని వ్రాసిన వచ్చును.

| | | |
|---|---|---|
| 1 | కుశలవవిజయం | రు. 0-8-0 |
| 2 | గయోపాఖ్యానము | 0-8-0 |
| 3 | ప్రియంవదాచరిత్రము | 0-6-0 |
| 4 | జయప్రద లేక పురూరవ | 0-8-0 |
| 5 | త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర | 0-8-0 |
| 6 | నలచరిత్ర | 0-8-0 |
| 7 | సీతాకళ్యాణము | 0-8-0 |
| 8 | రుక్మాంగద లేక యేకాదశీమాహాత్మ్యము | 0-8-0 |
| 9 | ద్రౌపదీమానసంరక్షణము | 0-6-0 |
| 10 | దయాకరవిజయము | 0-8-0 |
| 11 | సూరదాసుచరిత్రము | 0-6-0 |
| 12 | పురందరదాసుచరిత్రము | 0-6-0 |
| 13 | కర్ణానందదాయిని (పద్యములు) | 0-6-0 |
| 14 | హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు) | 0-6-0 |
| 15 | డిటో 2వ భాగం (కీర్తనలు) | 0-6-0 |
| 16 | కుచేలోపాఖ్యానము | 0-6-0 |
| 17 | రామదాసుచరిత్ర. చల్లారామలింగయ్యగారి విరచితము | 0-6-0 |
| 18 | యామునాచార్యచరిత్ర. సొంత్యాన అబ్బాయిగారివిరచితము | 0-6-0 |
| 19 | భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి | 0-4-0 |
| 20 | వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో | 0-12-0 |

ఓం

# కర్ణానందదాయిని

VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD DN. 1923.

శా. శ్రీవైకుంఠులు పన్నిదంబిడిచి వాసిన్గందుకంబాడఁ రా
జీవాక్షాహతమైన చెండు సరగన్ శ్రీవెన్కకుంబోవ ప
ద్మావక్షోజము బంతియన్న భ్రమచేతన్ హాస్యముంజూచి కే
ళీవైవశ్యము నగ్రహించు వనమాలిన్గొల్తు మోక్షార్థినై.

## అన్యాపదేశములు.

ఉ. ఆయన లేరు గ్రామమున సత్తయు మామయు నిద్రజెందినా
రాయలనూచినన్గనుక దూరడి మాతనయుండు నిద్రబో
నీయడు వీని బాధలిక నే భరియింపగజాల వేగర
మ్మాయిటు బీరపాదుదరి మ్రానను దాలిచి దాగియున్న బా
చీయని పిల్చె జారుసరసీరుహనేత్ర రహస్యభాషలన్ 2

ఉ. మోసముగల్గు వేమఱలి పొమ్ము భవత్సదనంబు జేర బే
రాసవహించి యాత్మభవయాతనచేతను వచ్చితీవు నా
కోసము రాకు నీకు బ్రతికూలుడు నాయధికారి వచ్చె సం
త్రోసమునన్ భవత్ప్రియులతో జరియింపుము మీనమిత్రమా. 3

ఆ॥ వె॥ మాలకాకులార! యాలపురుగులార !
కొంగలార! గుడ్లగూబలార !
వాయిమూసివినుడు కోయిలపల్కెడి
మధురమైన పంచమస్వరంబు ॥ 4

చ॥ మలయగిరిన్వసించు పెనుమ్రాకులు గంధపుజెట్టుస్పర్శనా
పొలుపునుదాల్చి యెల్లరకు మోదమొసంగును వేయివత్సరం
బులు నివసించినప్పటికి బొంగువెదుళ్ళకు దత్సువాసన
ల్గలుగవు లోనసారములు గల్గనిచో రసమబ్బ నేగతిన్. 5

ఉ॥ మాయురెమానమూనుటలుటూని వచింపుము నేడు పంచమ
స్థాయిని లేనిచో బరభృతంబని నిన్నెఱుగంగ నేర్తురే
యీయెడ మానవు ల్వటమహీజమునన్వసియించియున్న యీ
వాయసకోటిలోన సితవైఖరిలీలజరించు కోకిలా ! 6

ఉ॥ నీకువివేకమున్న గననేర్తువు సద్గతి వేషమున్నచో
లోకులు నిన్ను సాధువులలో గణియింతురటంచు నక్కటా!
యాకులు మేయుచుం జలమునానుచు మౌనము దాల్చి కాయమున్
స్వీకరమైనగడ్డమును బెంచిచరింతువు వెఱ్ఱిఛాగమా! ॥ 7

చ॥ పునుగు జవాజి కుంకుమము బూసినచన్గవతోడనున్న ప
ద్మనయనలెల్ల మోదమున మజ్జనస్నానము జేయజూచి నీ
తనువలరూపవాసనల దాల్చునటంచు జలాశయంబులో
మునుగుచునుంటివబ్జజుడు మున్నె లిఖించెనునల్ప మీకులం
బున జనియించువారలకు బొమ్మకలాభము లేదు కారమా ॥ 8

## రిఫారమర్లసంగతి.

సీ॥ బొట్టు రిమూవింగు జుట్టును షేవింగు ముందరక్రాపింగు ముఱియుచుం
డు। హాపుకుగోయింగు సారాయిడ్రింకింగు వీధులరోలింగు వెలయు
చుండు। నదులకుషైరింగు మదవతుల లుకింగు పకపకలాఫింగు బర
పుచుండు। కనుసంజ్ఞమేకింగు గర్లుసతోస్పీకింగు కరములషేకింగు

జరుపుచుండు । సందులవాకింగు సతులకై వెయిటింగు ప్రకటనుస్లీ
పింగు ప్రబలుచుండు । కాలునష్టాకింగు శైకల్లుటేకింగు యస్నునో
స్మోకింగు లలరుచుండు । నహినహి బేరింగు నంజుడుసీటింగు సిగరె
ట్లుస్మోకింగు చెలగుచుండు । వింతగఁ లోడింగు జంతులషూటింగు
లలకార్డుప్లేయింగు నలుపుచుండు

గీ॥ ఇట్టిచర్యలొనర్చుచు నెవరి నెన్న
వారుగానక పెద్దలపగిదిసభల
పాడుబొమ్మల నర్చింపగూడదంచు
పలుకుదురు కొంతమంది రిఫారమర్సు. 9

సీ॥ తమకులాచారపద్ధతులెల్ల విడనాడి విపులహావమ్ముసరిఫ్రెష్మెంటు
రామునకగుదెంచి రాకలనర్పించి యెలమిబట్లర్సుతో నెక్సలెంటు
బ్రాంది విస్కీ బీరు వైను బీఫ్ ముక్క లిమినేడ్లు సోడా కోడి గుడ్లు
వాంటు! అని పుచ్చుకొని రోడ్లలనుజోగుచు న్వార సుందరీమణుల
హౌసులకు వెంటు ।

గీ॥ సరససల్లాపముల రాత్రి జరిపివచ్చి
రంగుకోటులు వేసి మీటింగు జేసి
పాడుబొమ్మల నర్చింపగూడదంచు
పలుకుదురు కొంతమంది రిఫారమర్సు ॥ 10

ఉ॥ సానులపాటవిన్న మదిచంచలమౌనిక సానిమేళముల్
మానుడటంచు సత్సభలమాటలనాడుచు వే ముసుంగులన్
బూని నిశీథవేళ నటబోయి వధూటులమోవిపానకం
బాను రిఫారమర్లగన నద్భుతమయ్యెడి మిత్రరత్నమా ॥ 11

—◆ త్రాగుబోతుల లక్షణము ◆—

సీ॥ దానమొనర్చు రాధాకుమారునిపోల్కి నెరిగంతులిడు నాంజనేయు
పోల్కి । గుఱకనిద్దురవోవు కుంభకర్ణునిపోల్కి క్రిందనుబడిదొర్లు
పందిపోల్కి । అతిమధురోక్తులనాడు కోయిలపోల్కి కడుద్రిమ్మ

రుచునుండు కాకిపోల్కి । వే దూర్నయములగావించు రావణుపో
ల్కి కొంగజపముసేయు కొంగపోల్కి ।

గీ॥ కల్లుసారయులనుద్రావి యొళ్ళుమరచి
నట్టివాడీవిధంబున నాచరించు
నన్యులకెరుంగశక్యమే యట్టిజట్టు
లో మెలగువారికేతక్క డోసుమహిమ ॥

## ఝుంఝూటి — త్రిశ్రగతి.

బ్రింగ్, బ్రింగ్, బ్రింగ్, టాడి, ఏద్, మటణ, పకోడి ॥ బ్రిం॥
వెరి, గూడ్, టు, బాడి, డోంటు, ఫర్ గెట్, మైలేడి ॥ బ్రిం॥
ప్లీజ్, ప్లీజ్, కమిణ, షట్, ది, డోర్, ఆఫ్, ది, హాట్
ఎండ్, బిగ్, చిమ్నిపుట్, హియరాఫ్టర్, వుయిషల్, మీట్ ॥ బ్రిం॥
సీ, సీ, మై, బ్యూటి, దిసీజాల్, మైపాటిణ,
'వుయి, మష్టు ప్రే, ఆల్మయిటి, ఇటీజ్, అవర్, డ్యూటి ॥ బ్రిం॥
ఈచ్, టేక్, వణ, వణ, డోస్, డోణ, డ్గో, బియాండ్డి, ప్యాస్
ఐ, యామ్, కింగాఫ్, మెడ్రాస్, కైండ్లి, సీ, టు, బాలాజీదాస్ ॥ బ్రిం॥

—♦ వీణచేబూనివచ్చిన బ్రాహ్మణుని గొల్లవాడుచూచి —♦

ఉ॥ (గొల్ల) కాశికిబోతివో బమడ కావిడిదెస్తివో
(బ్రా) కాదు వీణ
(గొ) యబ్బోశిరో నేనుదానిగని బోల్పగనేర్తును కాదు కాదనీ
వాసిగమాడుతా వదియునైనను బూనికనూదుమీయ నెన్
జేశలమైనగానరుచి వీసమెఱుంగరు మూఢమానవుల్. 14

—♦ నారదుడు లక్ష్మినాలోకించి ♦—

మ. వనజాతాలయ నీకు దాతృగృహముల్ వాసార్హమైయుండగా
చని యాలోభుల చెంతనుండుటది నీచంబన్న శ్రీయిట్లనె
తనయా నన్నడుచుల్క జేయుదురు దాతల్లోభినన్మన్నన
గనుగానన్ బరికింతు వానిగృపలోకంబందు నెవ్వేళలన్. 15

VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD

నార—కం. జగతిని లోభి సగౌరవ
ముగ జూచునటంచు వానిపొంతకుజనడో
మగువా! వన్నె చెడదె? రా
గి గలిసినటువంటి పసిడికెంబలె నరయన్.

—♦ పడుచుపెండ్లమును ముసలిమగడు చూచి ♦—

ఉ. ఇంతిరో! పెండ్లికాలమున నిచ్చిన విత్తమురాదు మారుపూ
బంతిరో! నీవయింగలుగు భ్రాంతియుబోదు శరీరమందు ర
వ్వంతయుశక్తి లేదు పరమాత్మునిపై మదినిల్వబోదు నీ
తంతువృథోడ్యనైనను శతాబ్దములీభువినుండు కోమలీ. 17

—♦ అత్తకోడండ్రజగడము— లక్ష్మీసరస్వతులు ♦—

సీ. వనజమందిర భారతినిజూచి నిను నుపాసన జేయువారు నాసదనము
నకు। రాకతప్పదుగాన నీకుగౌరవము లేదనిపల్క వాగ్దేవియత్త
తోడ। నిన్నెసేవించుచు నన్నుగొల్వనివారు పశుసమానులనుచు
బలుక దమ్మిచూలి విలోకించి యాలి తల్లులపోరు వారింప నూ
హించి వారిగాంచి।

గీ. కయ్యమాడుట యిటుపాడిగాదుమీరు
తలప నిరువురకును హెచ్చు తగ్గులేదు
గాని మీరున్న చోటను జ్ఞానమున్న
గానియిద్దరకును వన్నె గలుగబోదు. 18

ముసలివానికి పెండ్లి జేయ నూహింప నెంచిన బాలిక తోడిబాలికతో

ఉ. నీరజగంధి నాదుజననీజనకుల్ ధనకాంక్షచేత సం
సారసుఖంబెఱింగియును సంశయ మొందక యక్కటక్కటా!
పేరిమినొకవృద్ధునకు బెండిలిసేయగ నన్ను నెంచి యు
న్నారు మరాళరాజగమనా! యలవిత్తమహాత్మ్యమెట్టిదో॥ 19

—◆ వైదికి సరసము ◆—

గీ. అఖిలవేదాధ్యయన శుద్ధమైన నాయ
ధరమునకునంటు దోసమ్ము వగులునీకు
కొలుక నీకిచ్చగలదేని కులుకులాడి
యెడమ చెవి యిదె కొలుకుమా యెగ్గునెంచ. 20

—◆ హరికథలలో చుట్టలుగాల్చు వారికింగల లాభము ◆—

చ. గురువరనృత్యగీతములు గొబ్బున వారవధూశిరోమణుల్
జరుపగ కాగడల్గొనిన చాకలులేమరితంబొనర్చి యీ
కరణినిబుట్టిరో దెలుపగావలెనన్న, గురుంగువల్కె సా
దరముగ సత్కథల్ జరుగు తావులజుట్టలుగాల్చువారలీ
ధర రజకాళియై కొరవిదయ్యములై జనియింత్రు వాసవా. 21

—◆ లోభివానినిదర్శింప గలిగినట్టి యాదరణ ◆—

సీ. ప్రేమతో నాప్రభు వేమిచ్చెనంటిరా యూరిలో నిర్భీతినుండనిచ్చె
జలిచేతపడకుచు వలువలేదన్నంత గడువడి జేతులు ముడువనిచ్చె
ముష్టికైపోన్నారుబోయి క్రమ్మఱరాగ దరలగొట్టకయింట జొరగ
నిచ్చె! గడుడప్పిచేడస్సి గంజిబోయుమటన్న భావిలోపలనీరు ద్రా
వనిచ్చె।

గీ. ఇట్టి త్యాగినిజూడబో మితనికితడె
సాటిగాక య్యలీగతి నలుపగలరె
సరసగుణసముదాయ సజ్జనవిధేయ
త్యాగవిజిత రాధేయ సద్భాగధేయ. 22

—◆ కలియుగ హరిదాసులసంగతి ◆—

చ. సరసతసున్న తెల్పుటకు సాహితిశూన్యమా సజ్జనాళిపై
గురుతుహులక్క దైవమునుగొల్చుటనాస్తి శిరోజపుంజము
ల్విరివిగదిద్ది వేషములు వేయుచు మోరలనెత్తి వీధులం
దిరిగెడి దాసులెట్లు భవదీయపదంబునుగందు రీశ్వరా.

సీ॥ ఘనతకై యుచ్ఛిష్ట గణపతి సేవించి ధనము సంపాదించు దాసుడొకడు
ధనము సంపాదించి దాచక వారకాంతలకు సమర్పించు దాసుడొకడు
విధవలదరి జేరి వే బూటకములాడి ద్రవ్యమార్జించెడి దాసుడొకడు
తనకథ పండితుల్వినదగినదని యాత్మస్తవంబొనరించు దాసుడొకడు
కోర్టులో వాదించి పార్టీలపైని పద్యములల్లి చదివెడి దాసుడొకడు
తమకులస్థుల చెంత తగనిటప్పాల్గొట్టి తగుమెప్పునొందెడి దాసుడొక
డు! సభకు బటమునకు సాష్టాంగముగ మ్రొక్కి త్రాగిలేవగ లేని
దాసుడొకడు। బట్టతెరువు దెచ్చి దిట్టంబుగా నప్పు దీసి చెప్పకయేగు
దాసుడొకడు।

గీ॥ తక్కనటువంటి దాసుల లెక్కసేయ
నేల యిటువంటివారలీలీల బాడి
ద్రవ్యమార్జించుటయెగాని ధర్మవతిన
నంబుమానిరి శాశ్వతానందరూప ॥ 24

—♦ కలియుగపురుషుల స్థితి ♦—

గీ॥ జగము తీరెడి మేటి రాజన్యులైన
ధనముగలవారలైన విద్వాంసులైన
జ్ఞానులైనను పౌరుషశాలురైన
స్త్రీలకడ బూరుషులు దాసీపుత్రులుగారె॥ 25

ఉ. మోసము జేయుమంత్రులు లలమూఢశిరోమణులావకీళ్ళు వి
శ్వాసములేనిక్లర్కులు నసత్యమనీషులమీన్లు మర్త్యులం
గాసిల జేయుబంటులు లనుకంపవహింపని నేలతేదులా
ఫీసునగూడియున్న నిరుపేదలకార్యము లెట్లు బాగగున్॥ 26

—♦ ఇద్దరు భార్యలుగలవాని యవస్థ ♦—

గీ॥ ఒకరికిద్దరు పెండ్లము లున్న బ్రతుకు
వీధిలోనుండు నొకదాని విఘువవలయు
పడుచుసతి తెల్లవెంట్రుక లప్పటిలాగ
వృద్ధసతి నల్లవెంట్రుక లప్పరికివేసె॥ 27

[library stamp]

అన్ృతవాదమ్ము సుజన హేయగ్రహమ్ము॥ 36

—◆ మోసపు ప్రావిడెంటు కంపెనీలను గురించి ◆—

ఉ॥ గాలము వేసి చేపలను గ్రక్కునలాగినరీతి మెంబరుల్
కాలము సేయ వారసులు గైకొనులాభ మనంతమంచు వే
లాలనజేసి విత్తములులాగెడు మోసపు ప్రావిడెంటు కం
పెన్ని లిలవిస్తరిల్లి నిరుపేదలకొంపలదీయ నోరమా
లోల! దరిద్రసంఘమిదురోదన మార్పు సమర్థులెవ్వరీ
కాలములోన నీవు మఱిగాక భవత్కృప బీదవారిపై
చాలగమోసి వారలవిచారముద్రోయుము లేనిచో బ్రజా
పాలకుడన్న నీ బిరుదు పాడగుగాదె దురాత్మభంజనా!॥ 37

క॥ ధర నేజంటులమని మెం
బరులిచ్చిన సొమ్ముదాచి పంపక కంప్నీ
వారగారు రశీదుల నే
మని పంపగలేదటంచు మాయలబన్నున్॥

—◆ ఘనతనొంద నుద్దేశించిన మూర్ఖులసంగతి ◆—

ఉ॥ ఆరయ బొట్టజించికన నక్షరముంగనరాని గానవి
ద్యారచనప్రశస్త కవితారస మానగ లేని మూర్ఖులి
ద్ధారుణిలో సభాస్థలిని దంభమునొంద నుపన్యసించిబం
గారుమెడల్సినాములిడ గైకొనువారికి గొప్పవచ్చునే॥ 39

—◆ పతి పరకాంతారతుండని చింతించెడి కులాంగన ◆—

క॥ ఇరవున గలవస్తువులె
వ్వరికిచ్చినగాని యోర్చు ప్రాణంబకటా!
వరుడు తన హృదయముఁ బర
తరుణులకుం ధారపోయ దాళగవశమే॥

గీ॥ ధరణి సత్కథల్ విన్నంతవరకు నెదను
మనము నీరీతి నడిచిన మంచిదనుచు
తొలగివచ్చియు నాబుద్ధి త్రోతురకట!
చక్కగా బూదెలోబొర్లు కుక్కపోల్కి॥ 41

—◆ పొదుము-సానిపాప ◆—

గీ॥ పొదుమునకు సానులకు సరిపోల్పవచ్చు
లాలనముసేయ నెత్తిపైనోలలాడు
నిఖిల విత్తంబుమాపును నిద్ర చెరుపు
అవని రసికులు రెంటిని నరయగలరు॥

—◆ సంగీతవాంఛ లేని మనుజుడు ◆—

గీ. పసులకును శ్వాములకు బసిసిసువులకును
గానమానందకరమని ఘనులువల్కి
రట్టిగానమందాశక్తి పుట్టనట్టి
మానవుడు మానవుడుగాడు మానుసుండి. 43

—◆ పెద్దలమనస్సు వెన్నకన్న మెత్తన ◆—

చ. ఘన నవనీతమున్ మృదువుగా భువినెంతురు దానికన్న స
జ్జనహృదయంబు మెత్తనని చాలెద గారణమేమియందురా
తనకును దాపమంటునెడ దా గరగంగల దేక మన్య జీ
వనములుతాపమొందునెడ వైళముగాగరగుట్ ద్వితీయమున్ .44

—◆ మృత్పాత్ర, తామ్ర పాత్రల సంభాషణ ◆—

ఉ.కుమ్మరిగడ్డపారగొని గొబ్బునద్రవ్వి ఖరంబుమీద నం
బ్రమ్మునుంచి తెచ్చి తన పాదయుగమ్మున ద్రొక్కి త్రొక్కిచ
క్రమ్మునవైచి త్రిప్పి యనలమ్మున దగ్ధమొనర్చి నిట్టి క
ష్టమ్ములకైన నంతగ విచారమునొందుటలేదుగాని హా
స్తమ్మునబట్టి మానినులు చట్టున మొట్టుదురందుచేత డెం
దమ్ములతల్లడిల్లు జలకణంబుగతిం జలియించుచున్నాదా
బమ్మకు సేవిమంబిడినవారమొ యూజ్జడజాతసూతి కో
పమ్మున స్త్రీలకట్టి యలవాటొనరించెను తామ్రపాత్రమా. 45

—◆ లుబ్ధాగ్రేసరుల సంగతి ◆—

చ. ధనమధికంబుగూర్చి తగుదానము భోగముసేయకుండ లో
భిని పెనుచీపురంచు పృథివింగల పెద్దలు చెప్పుచుంద్రుకా

రణమిల రాలుగింజలును రాసియొనర్చుచు నుండుగాని తా
దినునె తదీయబీజవితతిం దలపోయగ బ్రాణమిత్రమా! . 46

—◆ నారదుడు శంకరునితో ◆—

సీ. ఉత్తరీయకుల్యాయ మున్నట్టు జెప్పిన న్యాయనరల్లనియెడి టీచరొకడు
మొనసిద్రాక్షాపాకమున గైతసెప్ప సింపిలుస్టైలుగాదనుప్లీడరొకడు
లలితాంగి రాగమాలాపింపగావిని బేగడయనెడి యుద్యోగియొకడు
అవలయలేకుండ నాదితాళము వేయ జంపెతాళంబను శాస్త్రి
యొకడు !

గీ. ధరణిలోపల నిటువంటి సరసులుండ
సుకవితల్లజగాయక నికరమునకు
కటకటా తగుగౌరవం బెటులగలుగు
హస్తిదానవమదనాశ ! యభ్రకేశ !.

—◆ కాలమహిమ ◆—

సీ. మేదినిలో రిఫర్మేషనువృద్ధియై నారకామినులగర్వంబుద్రోసె
అలరైసుమిల్సుధాన్యంబుదంచిజీవించు బీదలనోటిలో బెడ్డవేసె
ముద్దుగబాడు గ్రామోఫోనులరుదెంచి గాయకశ్రేష్ఠుల వాయి
మూసె । రమణీయమగునట్టి డ్రామాలువిచ్చేసి స్కూలుపిల్లలయిండ్ల
గూలదీసె

గీ. కడుపుజించిన నతురజ్ఞానమైన
లేని హరిదాసు లీభువిలోనవాసి
గరిటిభాగవతుల మంట గలిపినారు
హస్తిదానవ మదనాశ! యభ్రకేశ! 84

—◆ గోపాంగనా భూపతుల ప్రసంగము ◆—

ఉ. చంపితిభూవిభు స్వగను సర్పముచేమృతినొందె బాలకుల
గొంపనువీడి భీతిగొని గోపవతీపురమేగి పొట్టకై
కంపులమేను రోవెలది కైవడి దుర్భటకోటికమ్మిజీ
వింప మదీయసూనుడల వీటికివేగమువచ్చి నన్నుమో

హింపగ బాలుచే దనువేటికియుంచుమహాగ్నిలో బ్రవే
శింప నతండుగాల్పమిని ఛీయని యిచ్చటజేరి నెత్తిపై
గంపనుబెట్టి పాల్పెరుగు గాశలమెప్పుగనమ్మ యాత్మపై
తంపుననుంటి మానవపతీ! నగపేటికి చల్లచిందినన్ ॥ 49

—— పరసతీసంగలాభము ——

సీ॥ బంధుమిత్రాప్తస్వభార్యలచేపోటు ధనజనాదరణ నిద్రలకు జేటు
రోగముల్దగుల నల్గురిలోననగుబాటు తమకులాచారపద్ధతికిలోటు
పరలోకసుఖదేహ బలకీర్తులకునోటు చానమగడువిన్న జావునేటు
పగవాడువిన్నచో బలువురతో జాటు జనపతిగన జెఱసాలబాటు

గీ॥ పరసతులపొత్తుగోరిన వారికిట్టి
గతులుకలుగకమానవు గాననట్టి
చేష్టలనుమాని భార్యల చెట్టబట్టి
నడచుటయేమేలు దుర్బుద్ధి విడిచిపెట్టి॥ 50

—— అమాయకపుభర్త - గయ్యాళియగు భార్య సంభాషణ ——

మ—గీ॥ అన్నముడుకలేదేమి పాపాత్మురాల
ఆ— పాపి నీతండ్రిగాని నే పాపిగాను
మ— చాలుచాలును ప్రేలెదవేల రండ!
ఆ— రండ నీతల్లిగాని నే రండగాను
మ— గేస్తుడనియంద్రుగాన నీగృహమునాది
ఓసి పోపొమ్ము నాయింట నుండదగవు
ఆ— తగినయిల్లాలినౌట నింటగలహక్కు-
నాదిగావున నిటనుండి నడచిపొమ్ము
మ— గంపగయ్యాళితోగూడి కాపురంబు
సలుపుచుండుటకన్నను చావుమేలు
ఆ— కొఱత నాకేమిలేదు లోకులకు వెఱచి
కంఠమునగలసూత్ర మొక్కటిమొవిడుతు॥ 51

## నోరున్న దలగాచును.

### —♦ మేక సింగముల సంభాషణ ♦—

సిం—గీ॥ ఎవ్వడవు నీవు
మే— మేకల నేలువాడ।
సిం— నామ మెయ్యది
మే— చింబోతు
సిం— నాగృహామున । నేలయుంటుట
మే— ఇరువది యేనుగులను ।
పులులనూ రింటి నొక సింగమును భుజించి
గడ్డమంతయుగొరిగింప గట్టివ్రతము ।
బూనివచ్చితి
సిం— కావుమో పుణ్యమూర్తి ।
అనుచు వాలంబుముడిచి సింహంబుచనియె॥ 52

## దుర్నయపట్టణము.

### —♦ గ్రామస్థుడు బాటసారి ప్రసంగము ♦—

బా—గీ॥ ప్రియుడ యీయూరిలోపల పెద్దలెవరు ।
గ్రా— తాటిచెట్లులె
బా— సరి । మంచి దాతలెవరు ।
గ్రా— చాకలులె పగ ల్బట్టలు చక్క జేసి ।
వచ్చి రాత్రియిచ్చెదరు
బా— విద్వాంసులెవరు ।
గ్రా— అన్యకాంతల బరవిత్తము హరింప ।
నెల్లవారలువిద్వాంసు
బా— లేవిధమున ।
జీవనము సేయుచున్నావో చెప్పుమ సచివ ।
గ్రా— విప్రక్రిమిన్యాయమునను జీవించుచుండు ॥ 53

## —♦ పిల్లి యేనుగుల సంభాషణ ♦—

పిల్లి—గీ. తలపయినిధూళిదాల్చి యేకుంద్రమ్మ
చుందువో వారణాధిపా ! యూర్చి తెల్పు
నేను భూపతిశయ్యపై నిద్రవోవు
నతడు దినుపాత్రలోన భక్ష్యాన్నముల్ పు
మెసవుచుందును ...

యేను—రాజు నామీద నెక్కి
విజయదశమినాడరుదెంచు వేళ నతని
కంటబడునప్పు నెత్తిపై గంగవాలు
జరుగునో చూడు మార్జాల మిత్రమా ! . 54

—♦ తీరిక లేని వానికి భార్య గయ్యాళియైన నుపకారము ♦—

గీ. ఆలి గయ్యాళి యైయుండ వ్యవసాయకు
వ్యాపకము గల్గినట్టివంటి వానినెన్న
అన్నమిడ వచ్చు పూటకు ఇల్లు గట్టి
నరుదుకొను చన్నమబట్టి నరకమునము. 55

—♦ గౌరీ - శంకరసంవాదము ♦—

చ. అలుగక యాలకింపుము మహేశ ! భవదీయపుత్ర సౌఖ్య
ములు ననుదూరి కట్టిపనిమానుచు నేర్పున నాటకంబుగా
మలయిక కేగి వేచిన రమాప్రియుని ... నా
గలియు ... నిజరూపమున గుడి
బలితపు పెద్ద చేరువన వంటలు చేసి నాకుమో
ములకోమరుండు మేపు నల భోజనవస్తువులేమి చేత్తు నా
కలుకుల గారవించి యిటు పైకృష సేయుడటంచు బల్క బూ
చులయొకి మీదు వల్లెయనుచు న్వ్యవసాయము సేయ నీశ్వరా. 56

—♦ సాధుసంపర్కము లేని యిల్లు ♦—

గీ. వసుధ నేయింట సాధుల పాదధూళి
పడును దాసిని ప్రాజ్ఞులు భవనమంద్రు

అటులగాకున్న తిత్తిర్విధమాత్సురంబు
లోపముగ నెంచదగినది కాపులార! 57

—♦ దుర్జనసంగలాభము ♦—

గీ. ఛిద్రములుగలనరుతోడ జెల్మిసేయ
ప్రాజ్ఞులకు గొప్పహాని తప్పకఘటిల్లు
వారిఘటమునగల ఛిద్రపాత్రపొందు
దనరు కంచుగంటకు దెబ్బతగిలినట్లు. 58

—♦ అవివేకినిజూచి సువివేకి ♦—

సీ. వాయుభక్షణ జేసి వర్తించుసర్పంబు జలకణంబుగ్రసించు చాత
కంబు। మితిలేనియాకుల మెసవును మేషంబు ధ్యానించుచుండు ని
త్యము బకంబు। అప్పులమునుగు నెల్లప్పుడు మీనంబు బొరియల
లోనుండు మూషికంబు। బూడిదలోన బొర్లాడుబాలేయంబు వన
ములో సంచరించును మెకంబు॥

గీ. ఇన్ని జేసినమృగముల కేఫలమ్ము
గలిగె నవివేకులగు మానవులునటమ్ము
వ్రతము లెన్నిగావింప నిరర్థకమ్ము
తపమునను జ్ఞానమే మూలధనముసుమ్ము. 59

క. భగవంతుని గుణదోసము
ల గంణిపవశమె లోకులకు గారణమె
న్నగ ప్రథమ మనంతము బొ
త్తిగ లేదు ద్వితీయమో సుధీజనవర్యా. 50

సీ. దైవసృష్టము నందు ధరణిఘనంబన్న భరియించెనలదాని పాపతేడు
పాపతేడే దండిపాడన్న నతని కంకణముగా ధరియించె గరళగళుడు
గరళకంఠుని గొప్పగా దలంచిన నుమావిభుని వానుకినెత్తె వెండి
కొండ। వెండికొండను నరుల్పెద్దగాభావింప లాపుననెత్తెనారా
వణుండు।

గీ. రావణునిపంచె కార్తవీర్యార్జునుండు

అతనిబడగొట్టె జమదగ్నిసుతుఁడులీల
జామదగ్ని గర్వముదోలె రామభద్రుఁ
డతఁడు పరమభక్తులమున్న లతనుఁజిక్కె.

సీ. క్షితిలోన నరులకు శతవత్సరములాయు వనియొద రది నిశ్చయంబు
గాదు। పసితనంబందొ యౌవనమందొ యౌవనాంతమునందొ లే
క వృద్ధదశయందొ। నీటనో జంతువుకాటనో పగవానిపోటునో
పాము కాటుబడియొ। ఇంటియందో పెనుమంటయందో లేక ప
ల్లెయందో గొప్పపట్న మందొ।

గీ. మరణమేరూఢియనినమ్మి మనుజులెపుడు
ప్రాణమున్నంతలో దైవ పాదపూజ
నంబుగావించి శాశ్వతా నందపదవి
నరగగొనుటయె జన్మకు సార్థకంబు. 62

సీ. నీనిమిత్తమెగదా బూనియేబీసీల నేర్చియుద్యోగముల్ నెఱపుచుం
ద్రు। నీనిమిత్తమెగదా సానిపాపలు విటుల్మరుక్కవపమునట్లు తకుక్క
చుంద్రు। నీనిమిత్తమెగదా నేతిడబ్బాలలో నరటిపండ్లనుగల్పి య
మ్ముచుంద్రు। నీనిమిత్తమెగదానిఖిలదేశంబుల కరుదెంచిడ్రామాల
నాడుచుంద్రు। నీ నిమిత్తమెగదా నిక్కుచు నీల్గుచు హరిదాసుల
మటాచు దిరుగుచుంద్రు। నీనిమిత్తమెగదా నీతిపద్ధతి ద్రోసికూట
సాక్ష్యంబుల గూయుచుంద్రు। నీ నిమిత్తమెగదా నిష్కారణముగ
పాంథులబట్టి దొంగలు దోయుచుంద్రు। నీ నిమిత్తమెగదా
నీచంబుగానెంచ కన్నంబు సంతతంబమ్ముచుందురి।

గీ॥ పుడమిగల కార్యములకెల్ల మూలమీవె
నీ ప్రభావంబు నెవరు వర్ణింపగలరు
కయ్యములకీవె మూలమో కానిడబ్బ
కలియుగపు దైవమీవె సూ కానిడబ్బ! 63

చ॥ వలవనికాంతకై తిరుగు వాడొకమూల ధనంబుగల్గినన్
వలసిన వస్తువుల్గొనని వాడొకమూల సభాంతరంబులన్

వలవని దప్పులన్వెదకు వాడొకమూలడు గాకనూరికి
న్వెలుపల నిల్లుగట్టుకొని ప్రేలుచునుండెడి వాడు మాలడే॥ 64

మ॥ లలితార్థగ్రహణ ప్రశస్తకవితాలంకారులౌ వారిముం
దలలం దయ్యలలూగుచుండు కవితా తస్వీమణీ ! నేడు నీ
కు లభించెంగద దైవయోగమున మూర్ఖుండుల్ రసంబన్న నా
వలకుంబోయెడి వాడు దైవగతి దప్పల్ శక్యమే ప్రోడకున్ ॥ 65

గీ॥ కామ మల బాల్య దశయందు గాళ్ళనత్తి
యౌవనంబున మొలపైకి నివ్వటిల్లి
ముసలితనమున నోటను మొనసియుంట
సహజసిద్ధి యెల్లజీవు లాచరణమరయ ॥ 66

—*వివేకి*—

మ. పగలెంతో నినుబుద్ధితక్కువయి కోపంబాపుకోలేక గొ
ట్టగ నాపై గడునల్కబూని యిటు తిట్టంజొచ్చినావిప్డు నీ
పగసాధింపగ వేళగాదిదిగొ నీ పాదంబులప్పట్టెదన్
దగవేలే మనకింక లేచి తరుణీ! తల్పంబుపై కెక్కవే. 67

—◊ గో షా ◊—

చ. వనితల చిత్తముల్ లతలవంటివి కారణ మేమనంగ చెం
తనుగలవానిపై నసలు దప్పక నెక్కుచునుండు నట్టిలే
వనితల సన్నిధి న్మెలగువారు కురూపులునైన దుష్టులై
నను కులహీనులైన నెలనాగలచిత్తము లత్తు వారిపై
గనుకనె రాణివాసమున కాంతలనుంతురు ప్రాజ్ఞు లెప్పుడున్. 6

—*కవి—వేశ్య*—

క. మన తెగవా రూర్వసికడు
పునబుట్టినపుడి పురాణముల బెద్దలు వ్రా
సిన దాని జదువలేదా ?
వినలేదా ? యెన్నడు న్గవికులాబ్జరవీ.

## —* సివిలిజేషన్ *—

శా. సౌకర్యంబుగ బాడు సానులగతిన్ సాంసారికస్త్రీల కీ
షోకేల ? యిది మంచిదా చెలుపుడా శోధింపుమా మిత్రమా!
మిత్ర: ఈ కాలంబున వారకాంతలకు దిక్కే లేదు నిక్కంబిదే
నాకర్ణింపుము పాటలో జదువులో నందంబులో యుక్తిలో
కోకల్కట్టుటలో విలాసములలో గ్రొవ్వాడివాల్చూపులో
జాకెట్టూనుటలో ప్రసంగములలో సంసారులే మిన్నలై
పీకన్భర్తల జెట్టబట్టనుగలర్ వేశ్యాంగనావీధికిన్ .
బోకుండన్ సమకట్టుచిట్లు దివసమ్ముల్ ద్రోయుచున్నారిలన్. 70

సీ. సివిలిజేషనుచాల చెలగికాఫీహోటెల్ కీపర్సనుర్ డబ్బుజూపుచుండె
సివిలిజేషను చాల చెలగిటైలర్సుకున్ ఫీడింగునిచ్చి కాపాడుచుండె
సివిలిజేషనుచాల చెలగివీవర్సుకున్ మద్రసాన్నములిచ్చిసాకుచుండె
సివిలిజేషనుచాలచెలగిచాకలవాండ్రగడుపారనన్నంబు గుడుపుచుండె

గీ. అన్నిటికి మేమె యధికులమనుచు మాయ
మాటలాడుచు దిరిగెడి తోటకాండ్ర
మంచి చెడ్డల నెల్ల భోధించి ప్రజల
బాగుజేయుచు నున్న దీనాగరికత. 71

సీ. వసుధ దేవాంగి, దేవబ్రాహ్మణుండయ్యె సివిలిజేషను వాని జేరబట్టి
పంచాణుదరయవిశ్వబ్రాహ్మణుండయ్యె సివిలిజేషను వానిజేరబట్టి
లవిబల్లెయగ్నికుల క్షత్రియుండయ్యె సివిలిజేషను వానిజేరబట్టి
సిరిగలకోమటిసెట్టి శ్రేష్ఠిగమారె సివిలిజేషను వాని జేరబట్టి

గీ. సివిలిజేషను ప్రజలనుమిగుల జ్ఞాన
వంతులజేసి యడుగునబడిన యట్టి
గౌరవమ్ముల బయి కీడ్చె గావున నిది
యెంత లావైన లోకుల కంతసుఖము. 72

సీ. కడియముల్ గొలుసులు కంఠెయు న్గాసులపేరు దుద్దులు పుస్తెపేరి
నాను । మురిడీలుగొలుసు లుంగరము నొడ్డాణమ్ము దగు ముక్కు-

పుడకలు దండకడియ । ములు నాగరము సంపుగలచీర నందుకు
సమరినకంచుకం బబ్బుముఖుల । కంతె చాలును మరి యధికమ్ముగా
నున్న ముద్దుగుమ్మలకెల్ల మోతచేటు ।

గీ. తలచిచూడ బుట్టందముగలపి మేలు
సార్టు కీనగల్ కొంత సపోర్టు చింత
పందుకుద్దలగతి మోసాలుంచువార
లెంత వింతగదిద్దిన నంతకంతె. 73

సీ. పొట్టపోషణకునై పొంగుసారాయి విక్రయము జేసెడి వానిగాజుగ్లాసు
కాఫీహొటేలులోగనుపట్టు బల్లమీదనుసంచరించు నిత్తడిగలాసు
ఫిల్టరుసోడా ప్రబిమలవాలిమినెద్దుగడుపుననిమకొన్న గాజుబుడ్డి
మేడిపండులరీతి మేనిచాయలకొ ప్రకాశించు వెలయాలికావిమోవి

జగతి బ్రాహ్మణులాది పంచములవరకు
దిరుగుచుండును వారి వాతెఱలనుమ
ఇట్టి చిత్రమ్ములెన్ని యోయిలను గలవు
అంగసంభవమదనాశ అభ్రకేశ. 64

—* వృత్తులు *—

సీ. పీనుంగులనుగాల్ప బిడకలమ్మెడివృత్తి దొంగిలువృత్తి ప్లీడింగువృత్తి
లోతుగోతులు కాటిగోదియువృత్తి శవముల మోసెడివృత్తివైద్యవృత్తి
కోరికమేలాలుగుత్త జేసెడివృత్తి కూటసాక్ష్యంబులు గూయువృత్తి
విటులబిచ్చకులగావించుబోగమువృత్తి అలమత్స్యమాంసమ్ములమ్మువృత్తి

గీ. అవనిగల వృత్తుల గణింప నలవియగునె
వృత్తులనుబట్టి యూహాలేవిధమునుండ
గలవొ యోచింపు డనుభవజ్ఞానులారా!
న్యాయమతులారా! సుజనవిధేయులారా! 75

క. చచ్చిన నొక్కడు జచ్చును
చచ్చిన జీవించునొకడు జగమున నెవరుణ

జచ్చిన జావకయుండిన
మచ్చికతో బ్రతుకునొకడు మారమదహారా! 76
తా. 1 వైద్యుడు, 2 కసాయి, 3 వైదికవృత్తిగలవాడు.

—* సభాస్తుతి *—

సరసగుణాఢ్యులార! కడు సాహసినై జగదేకనాథు స
చ్చరిత ముపన్యసింప దమ సన్నిధి సచ్ఛ్రుతిగాని సారమే
నెరిగినవాడనంచు మది నెంచగబోకుడు పాయసంబునన్
దిరిగెడుదర్వి వడ్డనల నేరు పెరుంగునుగానియందుమా
ధురిమ గ్రహింపలేదు కృప తోషములన్న క్షమింపగోరుదున్. 77

—* పేకాట *—

సుందరి మంజువాణుల సంభాషణము.

—క. చెలువకు ప్లేయింకార్డుకు
గలభేదం బేమొ చెప్పగలవా? సుదతీ.
—చలికన్న కార్డునందే
వలపధికంబని తలంపవచ్చు మదవతీ. 78
(తత్కారణంబువినుము.)
. వనితపయిం బ్రియంబుగలవాడొకడే దరిజేరు దాని దా
పునకు బరాయివాడెవుడు బోడు నిజంబిది; పేకయాటకున్
మొనసినవారుగాక నట మూగుదు రెక్కువమంది వారిపై
గినిసిన దిట్టినన్ విసికి గెంటిన బోరది యెక్కువాటచే. 79
—మంజువాణి! వినుము.

క. అల ధన విద్యావివేక
ముల నధికంబేది తెల్పు ముకురకపోలా!

—విలువ వివేకమునందే
గలదని నే జెప్పగలను కంజాతముఖీ! 80
తత్కారణంబు వినుము

క. ధనిలభియైన విద్యా
ధనిదుర్గుణుడైన యశము దారోకనదలవా
రిని ధన విద్యలు గల స్థల
మున సువివేకంబుగల్గ మొనయును గిస్తుల్.

రాణివాసము.

గీ॥ బెండు జలముననిడి కాలి వ్రేళ్ల ద్రొక్క ।
నంతవరకది యడుగు నణిగి యుండు
గాలుదీయగ నదిపైకి దేలునట్లు ।
రాణివాసంబు జగమున ప్రబలమయ్యె ॥

1913 సం॥ జూనులో రంగూనుచూచి బాలాజీదాసు వ్రాసినది.

సీ. అంగడిలో బేరమడిగి కమ్మరదాని మానిన దురము రంగూనుపుర
ము । కూరిమిత్రో నేగి కోరినవస్తువు లొకనబోవ గరము రంగూను
పురము । అరరూక చేబెట్ట జారనిచ్చు వెలయాలి దానిమందిరము
రంగూనుపురము । త్రాగుబోతుల విచిత్రము జూడజూపునాభాస
వాసరము రంగూనుపురము ।

గీ॥ కోమలులకు సంబరము రంగూనుపురము
ఘోరదుర్న్యయాగరము రంగూనుపురము
మానధనికి భీకరము రంగూనుపురము
దాని నెన్న మస్తరము రంగూనుపురము.

సమాప్తము.